

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 05, అక్టోబర్ 2025 పేజీలు - 8


భారీ జన సమూహం మధ్యన

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు

నివాళులర్పించిన పలు ప్రముఖులు





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు వారి నివాసం వద్ద గల వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో శనివారం నిర్వహించడం జరిగింది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఒకటో తారీఖున వారు తుది శ్వాస విడచడం జరిగింది. తుంగతుర్తి లోని వారి నివాసములో దామోదర్ రెడ్డి పార్థివ దేహం నికి మంత్రి ఉత్తమకుమార్ రెడ్డితో పాటు, పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు అతని పార్దేవదేహానికి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పలు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం 1957లో ఏర్పడినప్పటికీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అయిదు సార్లు పోటీ చేసి నాలుగు సార్లు విజయం సాధించడంతో పాటు రెండు మార్లు మంత్రి పదవిలో కొనసాగిన గొప్ప వ్యక్తి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి. సిపిఎం అడ్డైన తుంగతుర్తి నియోజకవర్గంలో ఇతడు గెలుపొందడం చాలా గొప్ప విశేషం. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐటి శాఖ మంత్రివర్యులుగా కూడా పనిచేశారు. 2009లో తుంగతుర్తి నియోజకవర్గం రిజర్వేషన్ పరంగా ఎస్సీ కోటాలోకి వెళ్లడంతో సూర్యాపేటకు వలస వెళ్లి సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేసి ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. రాజకీయాలలో ఏ రాజకీయ నాయకుడైన ఆస్తులని సంపాదించుకున్నారు. కానీ ముఖ్యంగా దామోదర్ రెడ్డి 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తన ఆస్తులను కరగదీసుకున్నాడే తప్ప, సంపాదించింది ఏమీ లేదనేది జగమెరిగిన సత్యం.

పత్రి ఒక్కరూ

## 'మానసిక ఆరోగ్యం' పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రతి ఒక్కరూ "మానసిక ఆరోగ్యం" పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 4 నుండి 12 వరకు "మానసిక ఆరోగ్యం- శ్రేయస్సు" పై లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ వారు నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో రకంగా మానసికంగా బాధపడుతున్నారని, మరికొందరు మానసిక వత్తిడికి లోనవుతున్నారన్నారు. అయినప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక వత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని, స్మార్ట్ ఫోన్‌ను సాధ్యమైనంతగా తగ్గించాలని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌ను పక్కన పెట్టాలన్నారు. పెద్దలు సైతం రాత్రి సమయాలలో వత్తిడి లేకుండా ఉన్నప్పుడే మంచి నిద్రతో పాటు, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానసిక ఆరోగ్యం పై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని, మానసిక ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయపు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లోను కాకుండా ఉండడమే ముఖ్యమని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండెజబ్బులతో చనిపోతున్న విషయాన్ని మనం గమనిస్తున్నామని, మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురి కావడం జరుగుతున్నదని, ఈ వత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢంగా ఉండేలా చూసుకోవాలని, మెదడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని, ఇందుకు గాను తప్పనిసరిగా ఒత్తిడి కల్పించని అంశాలను చదవాలని చెప్పారు. పోటీ పరీక్షలు, ఇతర అంశాలలో పేద పిల్లలకు సహాయం చేసేందుకు నల్గొండలో ఒక టౌన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయంలో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు. లయన్స్ క్లబ్ లాగా అందరూ ముందుకు వచ్చి సామాజిక సేవా పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నా రు. లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత తిరిగి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం ఫిర్యాదులను సమర్పించే నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

## ఆలయంలో కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

### వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ

### సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో శనివారం వరుస వేసవి సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది. వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండ పై బస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి. ఆలయంలో స్వామి వారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య



నూతనకల్, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులు ద్విచక్ర వాహనం కొనివ్వలేదని మనస్థాపం చెంది పాలిటెక్నిక్ విద్యార్థి శనివారం బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్స గణేష్ (17) తిరుమలగిరిలోని పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చిన గణేష్ తనకు ద్విచక్ర వాహనం కొనిస్తేనే కాలేజీకి వెళ్తానని చెప్పడంతో ఇప్పుడు సాధ్యం కాదని పాలిటెక్నిక్ పూర్తయ్యాక కొనిస్తామని తల్లిదండ్రులు చెప్పడంతో మనస్థాపం చెందిన గణేష్ రెండు రోజులుగా ముభావంగా ఉంటూ తన గదిలో శనివారం మధ్యాహ్నం ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఉదయము నుండి భోజనం చేయని కుమారుడిని పిలిచేందుకు వెళ్లి చూడగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి పల్సబిక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రాంతీయ హాస్పిటల్‌కి పంపించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# వాగులో పడి వ్యక్తి మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంజి రాము (40) ఈనెల 1వ తేదీ రాత్రి బహిర్ భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు గ్రామ శివారు గుండా ప్రవహించే పీతురు వాగులో పడి మృతి చెందాడు. రాము మృతి చెందడం ఎవరు చూడకపోవడంతో మృతదేహం కుళ్ళిపోయి దుర్వాసన వస్తుండగా శనివారం గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుని సోదరుడు గంజి సుభాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# దామోదర్ రెడ్డికి నివాళులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గానికి ఎస్సారెస్పీ నీళ్లు తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డికే దక్కుతుందని దామోదర్ రెడ్డి అకాల మరణం కాంగ్రెస్‌తో పాటు రెండు నియోజకవర్గాల ప్రజలకు తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతావత్ మంగయ్య నాయక్, సైదా నాయక్, వీరన్న, శంకర్ మోహన్, వెంకన్న, లకపతి, రవి, బాలాజీ, రాములు, నాగు, పవన్, సురేందర్, మాన్సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు.

***మోత్కూర్ :*** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయంపై మోత్కూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు నాయిని ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహా యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, పల్లపు సమ్మయ్య,మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి, బండారు వెంకట్ రెడ్డి, కుర్మిళ్ళ ప్రమీల,సోమనర్సమ్మ పాల్గొన్నారు.

# సంతోషంలోనే కాదు బాధలోనూ మేము సైతం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995 - 96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు 30 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న నచ్చిన రంగంలో ఎవరికి వారు పయనిస్తున్నారు. ఇందులో కొత్త ఏముంది అనుకుంటే పొరపాటే. అప్పుడు కలిసి చదువుకున్న విద్యార్థుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా దాదాపు అందరూ స్పందించి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడంలో ముందుంటారు ఈ ఆత్మీయ స్నేహితులు. సొంత బంధువులే కాదనుకుంటున్న ఈరోజుల్లో కలిసి చదువుకున్న దోస్తు కుటుంబ పరిస్థితులను తెలుసుకొని తగిన ఆర్థిక సహాయం చేయడంలో ఈ బ్యాచ్ విద్యార్థులు ఎప్పుడూ ముందుంటారు. దసరా పండగ సందర్భంగా అందరూ అలైబలై తీసుకొని ఆత్మీయంగా పలకరించి గత మరపురాని స్మృతులను గుర్తుచేసుకొని హాయిగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస చంద్రశేఖర్, కాంట్రాక్టర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, జనం కలం జర్నలిస్ట్ నల్ల యాదయ్య, వంపు వెంకట్, బూరుగు నాగరాజు, గుణగంటి ముత్యాలు, యాదయ్య, చేరుపల్లి ఈశ్వర్, జానయ్య, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభయాత్ర

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆధ్వర్యంలో దుర్గ మాత అమ్మవారి విగ్రహ ప్రతిమ ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. 12 రోజుల భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం శనివారం దుర్గామాత శోభాయాత్ర నిమిత్తం మండల కేంద్రంలో పురవీధుల్లో అమ్మవారి విగ్రహ ప్రతిమ ముందు అశేష భక్తజన నడుమ కోలాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ అర్థం దామోదర్ ,అర్థం శ్రీనివాస్, అర్థం గోపి కిషన్, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు నాగరాజు, గుప్త ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మంచుకొండ శేఖర్, ఊరే శేఖర్, దుగ్గి శ్రీనివాస్, మిర్యాల రఘురాములు , గజ్వెల్లి రవికుమార్, ఇంద్రయ్య, అర్థం మోహన్ తదితరులు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

# ఆలేరు మండలంలో త్వరలోనే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఆలేరు, మేజర్‌న్యూస్ : కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాకాలం 2025-26 సీజన్‌లో ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయబోయే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ వచ్చే వారం లేదా పది రోజుల్లో మండలంలోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని అన్నారు. అందుకు పిఎసిఎస్, ఐకెపి నిర్వాహకులు ముందుగానే సిద్ధంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన మెటీరియల్,రిజిస్టర్లు సమయానికి సిద్ధం చేయాలి అని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎం సత్యనారాయణ, పిఎసిఎస్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, గిర్ధవార్లు పూర్ణచంద్రరావు, భద్రయ్య, సెంటర్ ఇన్చార్జీలు,జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి

రాజపేట, మేజర్‌న్యూస్ : రైతులు తమ పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండలంలో రేణికుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న గోశాలలోని ఆవులకు మరియు దూడలకు ఉచిత లంపి స్కిన్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులైన లంపి స్కిన్ (ముద్ద చర్మవ్యాధి) పై రైతులకు అవగాహన కల్పించారు.మండలంలోని పాడి రైతులు ఆవులు, దూడలకు,ఎద్దులకు మరియు కోడెలకు ఈ టీకాలు ఇప్పించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి 3 మసాల వయస్సు వున్న దూడలకు వస్తే తీవ్రమైన జ్వరం 105 ఫారెన్ హీట్, చర్మం మీద గట్టిపడిన ముద్దలు (నాడ్యూల్స్), మేత గాని, దాణ గాని తీసుకోదని పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని, లింఫనోడ్స్ వాపు, కాళ్ళు వాపు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కె.రవి, అజయకుమార్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని మండల కార్యవర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో సిపిఎం పార్టీ సమావేశం కూసుకుంట్ల జంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంచాల మధు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిధ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల, మండలాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు, మద్యం, అమలుకాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నెల కంటే జంగయ్య, బోయపల్లి పుష్పలత, నాయకులు కోట భూపాల్ రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, కోట జనార్దన్ రెడ్డి, మేకల నరసింహ, చుక్క రజినీకాంత్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జివిగూడెంలో విషాదం...

## ఈతకు వెళ్ళి ఇద్దరు విద్యార్థులు గల్లంతు



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని జివిగూడెం గ్రామంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక వెంకటేశ్వర్ల బావికాలనీ సమీపంలో ఓ గెస్ట్‌హౌస్‌లో ఉన్న పాతబావిని స్విమ్మింగ్‌పూల్‌గా మార్చారు. అయితే నార్కెట్‌పల్లి కామినేని విద్యాపీఠ్ స్కూల్‌కు చెందిన 13 మంది విద్యార్థులు ఈతకు వెళ్ళారు. అందులో ఇద్దరు పిల్లలు ఈత రాక గల్లంతు కావడంతో వారి కోసం పోలీసులు గజ ఈతగాళ్ళతో గాలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రామ్మూర్తిగౌడ్ మృతి బాధాకరం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః పట్టణానికి చెందిన గౌడ సంఘం పెద్దగౌడ్ అయిన సోమగాని రామ్మూర్తిగౌడ్ మృతి బాధాకరమని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శనివారం రామ్మూర్తిగౌడ్ మృతి పట్ల నాగన్నగౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ రామ్మూర్తిగౌడ్ కాంగ్రెస్ పార్టీకి సానుభూతిపరుడిగా ఉండి సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, సోమగాని వీరన్నగౌడ్ పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ దొంగల అరెస్టు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః విద్యుత్ మోటార్‌ను దొంగలించిన కేసులో ఇద్దరు నిందితులను పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని సిఐ చరమందరాజు శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన చలువాది నర్సింహారావు అనే అతనికి పట్టణ శివారులో గల వేపలసింగారం గ్రామానికి వెళ్లే రోడ్డు నందు రెండు ఎకరాల భూమి ఉండగా అట్టి వ్యవసాయ భూమిలో గత రెండు రోజుల క్రితం 5 హెచ్‌పి విద్యుత్‌మోటార్ పోవడంతో బాధితుడు నర్సింహారావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని, ఉదయం 8 గంటల సమయంలో మఠంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఎస్‌ఐ మోహన్‌బాబు పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనాల తనిఖీల్లో భాగంగా ఇద్దరు వ్యక్తులు మారుతి సుజుకి వ్యాన్ టిఎస్ 05 ఈవి 8330 గల వాహనంలో పోలీస్‌వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా అట్టి అనుమానితులను పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చి విచారించగా వారు గత రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసిన వ్యక్తి యొక్క 5హెచ్‌పి విద్యుత్ మోటార్‌ని ఇద్దరు కలసి దొంగలించినట్లు నేరము ఒప్పుకోవడంతో వారిని కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.కాగా నిందితులైన సంగిశెట్టి నరేష్,శ్రీరాముల నాగాచారి వేపలసింగారం గ్రామానికి చెందిన వారిగా గుర్తించడం జరిగింది. 5హెచ్‌పి విద్యుత్ మోటార్‌తో పాటు వాహనమును స్వాధీనం చేసుకున్నారు. దొంగలించబడిన విద్యుత్ మోటార్ యొక్క విలువ రూ.10 వేలు. విద్యుత్ మోటార్‌ను దొంగలించిన కేసులో ఇద్దరు నిందితులను పట్టుకున్న ఎస్‌ఐ మోహన్‌బాబును,పోలీస్ సిబ్బంది సిఐ చరమందరాజు అభినందించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన కొమ్ము యాదయ్య యాదవ్ అలివేలు దంపతుల కుమారుడు సైదులు జ్యోతి యాదవ్‌ల వివాహం శనివారం చిట్యాల మండల కేంద్రంలోని బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్‌లు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వారి వెంట తీర్పారి వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ సురిగి చలపతి గౌడ్, ఈడుదుల కంటి కైలాస్ గౌడ్, జక్కలి లింగస్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.

మునుగోడు మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన కొమ్ము



యాదయ్య అలివేలు దంపతుల కుమారుని వివాహం శనివారం చిట్యాల మండల కేంద్రంలోని బి.యన్.రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, సురిగి లింగస్వామి, తీర్పారి శ్రీశైలం, తీర్పారి నరసింహ, ఈరటి నవీన్, ఈదులకంటి బాబు, దాం మహేష్, తీర్పార్ శ్రీశైలం, తీర్పారు వెంకన్న, రేవల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# 24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వీడలేమంటూ విడిపోమంటూ వెళ్ళిపోతున్నాము చిలిపితనం చివరి మలుపులో అంటూ 2001- 2002 సంవత్సరంలోని విద్యార్థులు అంతా ఒక వేదికగా కలవాలని వారి సహచర విద్యార్థులు అందరినీ కలిసి సమ్మేళనంగా ఏర్పాటు అవ్వాలన్న దృఢ సంకల్పంతో విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో 2001 సంవత్సరంలో విద్యానభ్యసించిన విద్యార్థులంతా కలిసి తమ గురువులను అందరిని ఆహ్వానించి శనివారం వైష్ణవి గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆనాటి మధుర అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను ఆహ్వానించారు. వారికి విద్య నేర్పిన ఉపాధ్యాయులందరినీ వేదికపై పిలిచి పూర్వ విద్యార్థులంతా కలిసి సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి స్టేజిపై వారి యొక్క మధుర అనుభవాలను ప్రస్తుతం వారు చేస్తున్నటువంటి ఉద్యోగాలు వారు పడ్డ కష్టాల గురించి సహచర విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా కలిసి ఆటపాటలతో చిందులేస్తూ ఆనాడు స్కూల్లో చేసినటువంటి చిలిపి చేష్టలు గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి మళ్లీ కలవటం ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు బిక్షా రెడ్డి గురూజీ, రామ్ రెడ్డి గురూజీ, రాఘవరెడ్డి గురూజీ, రామ్ రెడ్డి గురూజీ, స్వామి గురూజీ, సైదిరెడ్డి గురూజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా గంగదారి పరమేశ్వర్




ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన గంగదారి పరమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భువనగిరిలో జరిగిన కుమ్మరి సంఘం సమావేశంలో ఈ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు గంగదారి పరమేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన కుమ్మరి బంధువులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్య,ఉపాధి అవకాశాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తానని, కుమ్మరి సమాజం అన్ని రంగాల్లో ఎదగడానికి కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.అలాగే కుమ్మరి సంఘం బలోపేతం కావడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి.సమాజంలో సాంకేతిక, ఆర్థిక,విద్యా రంగాలలో పురోగతి సాధించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడుకోండల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, కార్యదర్శులు దరిపెల్లి ప్రవీణ్‌లకు పరమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమావేశంలో పాల్గొన్న మండల, జిల్లా నాయకులు పరమేశ్వర్‌కు అభినందనలు తెలియజేశారు.

# తుల్జాభవాని అమ్మవారికి నైవేద్యం సమర్పణ



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని బంగారికుంటతండా గ్రామంలో గల తుల్జాభవాని అమ్మవారికి బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను శనివారం నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుర్ర క్రాంతి, కృష్ణకాంత్, కుర్ర శ్రీను, బాలు,రంగా,శ్రీను హతిరాం, వెంకటేశ్వర్లు,స్వామి, రాజు, లచ్చిరాం పాల్గొన్నారు.

# శోభాయాత్రలో పాల్గొన్న మాల్గా బాలకృష్ణ



నార్కెట్‌పల్లి, మేజర్ న్యూస్ ః చెరువుగట్టు గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ దుర్గామాతకు, స్వాములకు, వస్త్రాలు, మాలలు, దాతలుగా నిలిచిన దుర్గామాత స్వాములు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ దుర్గాదేవి దీవెనలు చెరువుగట్టు గ్రామ ప్రజలపై చల్లనిచూపు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గాదేవిని కోరుతున్నానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే పాల్గొని మంచి కార్యక్రమాలు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మండలంలోని దుర్గామాత స్వాములు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మల్లికార్జునరెడ్డి



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో భాష్పాక మల్లేష్ నూతన గృహ ప్రవేశంలో నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టి మల్లిఖార్జున్ రెడ్డి పాల్గొని భాషపాక మల్లేష్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ, నార్కెట్‌పల్లి గ్రామ పంచాయితీ మాజీ వార్డు మెంబర్ ప్రజ్ఞాపురం రామకృష్ణ, స్వామి పాల్గొన్నారు.

# పూజలకు నోచుకోని పాలడుగు రామాలయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పాలడుగు గ్రామంలోని రామాలయంలో నీటి వసతి లేక కొన్ని నెలలుగా పూజలకు నోచుకోవడం లేదని ఆలయ ప్రధాన పూజారి భాస్కరభట్ల శివానంద శర్మ, ఆలయ కోశాధికారి గుదే మధుసూదన్ యాదవ్ శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్.హెచ్.930 పి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాలయానికి నీటి పైప్ లైన్ తొలగించడం జరిగిందని, ఇట్టి విషయంను రహదారి ప్రాజెక్టు మేనేజర్ రమేష్ బాబుకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు చేపట్టలేదన్నారు. నీటి వ్యవస్థ లేకపోవడంతో కొన్ని నెలలుగా పూజలకు ఆటంకం కలుగుతోందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని పూజారితో పాటు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## కలెక్టర్ హనుమంతరావు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మండలంలోని దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు సిరిగిరి మమత ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బిల్లులను లబ్ధిదారులకు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బి.యాదగిరి తదితరులున్నారు.



# పలు సమస్యల పై వినతిపత్రం అందజేత


### కర్రె ప్రవీణ్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో కొండపైన ఏఇఓకి పలు సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచినటువంటి పుణ్య క్షేత్రంలో అతిపెద్ద అన్నదానం నిర్మించిన కూడా దాని ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీని వల్ల మాలధారణ చేసిన భక్తులకు వసతి లేకుండా అవుతుంది. దాంతోపాటు స్వామివారికి గోశాల కూడా వెటర్నరీ డాక్టర్ ఇంతవరకు లేడు మెట్ల మార్గంలో కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలి. సంస్కృత కళాశాల, శిల్ప కళాశాల, శాశ్వత భవనాలు నిర్మించాలి. పేరుకే డార్మెటరీ ఉందని చెబుతున్న కూడా అక్కడ పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేవు కొండపైకి టూ వీలర్ కూడా ఎప్పుడు అనుమతించాలని డిమాండ్ చేయడం జరిగింది. అయితే వీటి మీద అధికారులను అడిగినప్పుడు మాకు ఏమీ తెలియదని రెగ్యులర్ ఆఫీసర్లు లేరని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, పట్టణ కార్యదర్శులు ఆలేటి కర్ణ, సురేష్, ఆవుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగసత్యం, శ్రీను, బెలిద అశోక్, తాళ్ల రాజిరెడ్డి, శివరాత్రి శ్రీశైలం, విజయ్, శ్రీకాంత్, చందు, కర్రే శ్యామ్ పాల్గొన్నారు.

# హిందూ ధర్మం, సనాతన ధర్మం చాలా గొప్పది

### ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ దాస్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న రాధా మనోహర్ దాస్ హిందూ ధర్మం సనాతన ధర్మం చాలా గొప్పదని అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ చాలా అద్భుతమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు రాధా మనోహర్ దాస్ అన్నారు. ఆయన శనివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం మనిదీపేశ్వరి లోటస్ టెంపుల్‌లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తదితరులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాధం పలికారు. అనంతరం ఆయన లోటస్ టెంపుల్ లోని ముక్కోటి దేవతల అదేవిధంగా మరిదిపేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ అద్భుతమని ఈ టెంపుల్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు అదేవిధంగా గతంలో ఈ టెంపుల్ ఏర్పాటుకు కృషి చేసిన వారికి ఈ టెంపుల్‌ను విజయవంతంగా ఇప్పటికీ నడిపిస్తున్న నిర్వాహకులకు అభినందనలు అని అన్నారు. లోటస్ టెంపుల్‌లో అమ్మవారిని అద్భుతంగా దర్శించుకుందామని ఇలాంటి ఆలయాన్ని ఎక్కడ చూడలేదని ఆయన అన్నారు. హిందూ ధర్మం సనాతన ధర్మం వర్ధిల్లా విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సజావుగా జరిగిందని ఎందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఆయన వెంట లోటస్ టెంపుల్ నిర్వాహకులు తదితరులున్నారు.

### గాజా పై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ

# ఈ నెల 10న కోదాడలో భారీ ర్యాలీ



కోదాడ, మేజర్‌న్యూస్ : పాలస్తీనా భూబాగాన్ని అమెరికా ఆయుధసంపత్తితో తెగ బలిసిన ఇజ్రాయెల్ ఆక్రమించటమే కాకుండా అక్కడి ప్రజల ధన, మాన ప్రాణాలను హరించటంతో పాటు వారికి మానవతా సాయం అందకుండా చేయడం ద్వారా వాళ్ళను ఆత్మహత్య ప్రేరేపితులుగా మర్చివేస్తున్నారు. అని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని పాలస్తీనా సంఘీభావ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం ఎమ్మెస్ కళాశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రుక్కెడు నీళ్ల కోసం ఎగబడ్డ పసి బిడ్డలును సైతం కాల్చివేసి పైషాచికాత్వాన్ని చాటుకొంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 145దేశాలు, ఇజ్రాయెల్ దుర్మార్గాలను ఖండిచినా అమెరికా అండాతో ఇజ్రాయెల్ లెక్కచేయటం లేదు అని విమర్శించారు. ఈ సందర్భంగా మనుష్యులంగా పాలాస్తీనా ప్రజల పట్ల సౌహార్ధతను ప్రకటించే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకోసం ఈనెల 10వ తేదీన 2.00 గం.లకు గాంధీ పార్క్ నుండి రంగా దియేటర్ వరకు ర్యాలీ జరుపుటకు నిర్ణయం తీసుకున్నట్లు వర తెలిపారు. ఈ సమావేశంలో ముఫ్తీ అతహర్, రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, షేక్ నయీమ్, నిజాముద్దీన్, కర్ల సుందర్ బాబు, షేక్ ఆరిఫ్ పాషా, షేక్ దస్తగిరి, షేక్ ఖాసీం, నరసింహారావు, ఉదయగిరి పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి బాబాని దర్శించుకున్న ప్రముఖులు

### ఆలయ ధర్మకర్తలు ఘన స్వాగతం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ ఈ సంస్థానంను చాలా అద్భుతంగా నిర్వహిస్తున్న ధర్మకర్తలను అభినందించారు. శ్రీ సాయి సన్నిధి చింతపల్లి సంస్థానమును దర్శించుకోవడం తనకెంతో అనుభూతి కలిగిందని ఆయన అన్నారు. ఈ బాబా గుడి ఎంతో అందంగా ఉందని ఆయన అన్నారు. మొదటిసారి బాబా గుడికి వచ్చిన సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మేమెంటో, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు, తడకమల్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, వేద బ్రాహ్మణులు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో దుర్గమత నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు దుర్గామాతను అత్యంత పవిత్రంగా పూజలు చేయడం జరిగింది. చివరి రోజు అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు మహిళలు శోభ యాత్రలో పాల్గొని నృత్యాలు చేస్తూ అమ్మవారిని ఘనంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది .అన్ని విఘ్నాలు తొలగి గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : కల్వకుంట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలనీ డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో గ్రామాలకు బస్సు సౌకర్యం, సరైనటువంటి రవాణా సౌకర్యం లేకపోవడం చాలా సిగ్గుచేటనీ విమర్శించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కావాలని అనేక సార్లు, అనేక దపాలుగా అధికారులకు విన్నవించిన, ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఏమాత్రం కూడా పాలకులు, అధికారులు స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలను నిర్మించి సుమారు 30 సంవత్సరాల అవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా ప్రహరీ గోడ లేకపోవడం పేద విద్యార్థుల పట్ల ఈ పాలకులు, ప్రభుత్వాల కుట్రేనని కనీసము విద్యార్థులు చదువుకోవడానికి, కూర్చోవడానికి బెంచీలు సైతం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కల్వకుంట నుండి వెలమకన్నె గ్రామానికి మంజూరైన రోడ్డును ప్రారంభించి మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశారని దాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధికి సహకరించాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, ప్రజాసంఘాల నాయకులు పగిళ్ల మధు, కుక్కల బాలస్వామి, పగిళ్ళ యాదయ్య, డివైఎఫ్ఐ నాయకులు కట్ట ఆంజనేయులు, బొందు శివ,కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.